క్లుప్తంగా

అభివృద్ధి చేసి చూపించాం... ఆశీర్వదించండి



ప్రచార కార్యక్రమంలో రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్కే సెల్వమణి

నగరి : ''ఐదేళ్లలో మునుపెన్నడూ జరగని అభివృద్ధిని ఈ ప్రభుత్వం చేసి చూపింది. ఈ అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ ఈ ప్రభుత్వమే అధికారంలోకి రావాలి. అందుకు ఓటుతో ఆశీర్వదించండి.'' అని మంత్రి ఆర్కేరోజా భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్కే సెల్వమణి చెప్పారు. మున్సిపల్ పరిధి కొత్తపేటలో ఆదివారం నేత సామాజిక వర్గం ఎక్కువగా నివశించే ప్రాంతంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని, ఛారిటబుల్ ట్రస్టు ద్వారా మంత్రి చేసిన సేవా కార్యక్రమాలను వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. ఓటుతో మరో మారు ఆశీర్వదిస్తే మరిన్ని మంచిపనులు చేస్తామని తెలిపారు. మరమగ్గ కార్మికుల కోసం విద్యుత్‌బిల్లుల్లోఅదనపు చార్జీలు యూనిట్‌కు 94 పైసలు తగ్గించినట్లు వివరించారు. ప్రభుత్వ యూనిఫామ్ ఆర్డర్లు అందించి కోవిడ్ సమయంలో ఆదుకున్న తీరును గుర్తుచేశారు. ఇంత మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరిస్తే మరింత మంచి పనులు జరుగుతాయని చెప్పారు. అందరూ ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి రోజమ్మను మూడవసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నీలమేఘం, వైస్‌చైర్మన్ బాలన్, పార్టీ పట్టణ అధ్యక్షులు బీఆర్వీ అయ్యప్పన్, కౌన్సిలర్లు మోహన్‌రాజ్, బీడీ భాస్కర్, భూపాలన్, డిల్లి, దయానిధి, ఇంద్రయ్య, అమర్, నాయకులు ఎల్లప్పరెడ్డి, రాజముత్తు, శశికుమార్, శ్రీనివాసన్, రమేష్, మణి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులతో టీడీపీ ప్రచారం



శ్రీరంగరాజపురం: గంగాధరనెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా థామస్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఆయన వ్యవహరిస్తున్న తీరు చాలా విచిత్రంగా ఉంటోంది. తాజాగా థామస్ తన స్వార్థం కోసం చిన్న పిల్లలను సైతం వదల్లేదు. పిల్లలను పార్టీ ప్రచారాలకు ఉపయోగించకూడదన్న నిబంధనలు ఉన్నప్పటికీ దాన్ని బేఖాతరు చేస్తూ విచ్చలవిడిగా పిల్లలతో ప్రచారాలు చేసుకుంటున్నారు. ఆదివారం వెదురుకుప్పం మండలంలోని ఎనమలమంద ఎస్సీ కాలనీలో మన ఇంటికి మన థామస్, బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ అభ్యర్థి వీఎం థామస్, జనసేన ఇన్‌చార్జ్ పొన్న యుంగధర్ పాల్గొన్నారు. అయితే టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తల కంటే ప్రచారంలో చిన్న పిల్లలే ఎక్కువగా ఉండడం గమనార్హం.

పాతగుంటలో దొంగల హల్‌చల్





చోరీకి గురైన స్టార్టర్ పెట్టె, కేబుల్ వైరు

వెదురుకుప్పం: మండల పరిధిలో దొంగతనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గుర్తు తెలియని దుండగులు గ్రామాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నా పట్టించుకునే నాథుడే లేడని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని పాతగుంటలో రెండు రోజులుగా దొంగలు హల్‌చల్ చేశారు. శుక్రవారం రాత్రి వైస్ ఎంపీపీ విజయకు చెందిన టిప్పర్‌కు అమర్చిన రెండు బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. వాటి విలువ సుమారు రూ.25 వేలు ఉంటుందని తెలిపారు. శనివారం రాత్రి ఇంటి వద్ద ఉంచిన చొక్కలింగారెడ్డి కుమారుడు రాజేష్‌కు చెందిన పల్సర్ బైక్ చోరీకి గురైంది. అలాగే నల్లవెంగనపల్లె పంచాయతీ కలిమిచేను గ్రామ సమీపంలో ఉన్న పొలాల్లో స్టార్టర్లు, సుమారు 600 మీటర్ల కేబుల్ వైరు అపహరణకు గురైనట్లు బాధితులు తెలిపారు. రైతులు చిన్నబ్బరెడ్డి, భాస్కర్ రెడ్డి వ్యవసాయ బోర్ల వద్ద ఉన్న స్టార్టర్లతో పాటు కేబుళ్లను దొంగలు తస్కరించినట్లు చెబుతున్నారు. గ్రామాల్లో పోలీసుల నిఘా కొరవడడంతోనే కారణంగా చోరీలు అధికమవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

ఆకట్టుకున్న దుర్యోధన వధ

పూతలపట్టు: మండలంలోని మిట్టూరు బాట గంగమ్మ దేవస్థానం వద్ద నిర్వహించిన మహాభారత యజ్ఞం ఆదివారం దుర్యోధన వధతో ముగిసింది. ఇందులో దుర్యోధన వేషధారి యుద్ధ సన్నివేశాలు, పాటలు, పద్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. 16 రోజుల పాటు వెంకటేశ్వర నాట్య మండలి వారు నాటకాన్ని ప్రదర్శించారు. రంగంపేట క్రాస్‌కు చెందిన పోతునాయుడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దుర్యోధన వధ నాటకంలో గ్రామానికి చెందిన కిరణ్‌కుమార్, తారకరాముల నాటకం వేసి ప్రజలను ఆకట్టుకున్నారు.

బూత్ కన్వీనర్లే పార్టీ విజయ సారథులు

- సంక్షేమానికి చిరునామా జగన్ పాలన
- చంద్రబాబు పాలనలో అంతా అవినీతే
- వైఎస్సార్ సీపీ హయాంలో జరిగిన మేలును వివరించండి



బూత్ కమిటీ కన్వీనర్లతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

శ్రీరంగరాజపురం : బూత్ కన్వీనర్లు, గృహసారథులే వైఎస్సార్‌సీపీ విజయ సారథులని డిప్యూటీ సీఎం నారాయణస్వామి తెలిపారు. మండలంలోని చోక్కమడుగు గ్రామం వద్ద ఆదివారం బూత్ కన్వీనర్లు, గృహ సారథులకు శిక్షణ ఇచ్చారు. ఇందులో ఆయన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మితో కలిసి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బూత్ కన్వీనర్లు, గృహసారథులు ప్రతి ఇంటికీ వెళ్లి గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును వివరించాలన్నారు. హయాంలో దోచుకో.. పంచుకో.. దాచుకో అన్నది చంద్రబాబు విజన్ అని, ప్రతి పేదవాడు సమాజంలో గౌరంగా జీవించాలన్నదే జగనన్న విజన్ అని పేర్కొన్నారు. నియోజవర్గంలో ఇప్పటి వరకు దళితవాడలో హిందూ ఆలయంలేని 143 గ్రామాలను గుర్తించి శ్రీవాణి ట్రస్టు ద్వారా రూ.10 లక్షలతో ఆలయాలను నిర్మించినట్టు తెలిపారు. తాగునీటి సౌకర్యం కోసం 218 ఓవర్ హెడ్ ట్యాంక్‌లు, రూ.250 కోట్లతో రోడ్లు సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. టీటీడీలో కలికిరి, అలత్తూరు, పాలసముద్రం ఆలయాలను టీటీడీలో విలీనం చేయించినట్టు పేర్కొన్నారు. దేవదాయ శాఖ సహకరంతో రూ. కోటి నుంచి రూ.5 కోట్లతో 23 ఆలయాలను పునర్నిర్మించినట్టు తెలిపారు. అదే విధంగా పెనుమురు, కార్వేటినగరంలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణం శరవేగంగా జరుగుతోందని వివరించారు. ఎన్టీఆర్ జలాశయానికి రూ.197 కోట్లు కేటాయించినట్టు పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటానే పనులు ప్రారంభిస్తామన్నారు. నాలుగు మండలాల ప్రజల సౌకర్యార్థం ఉడములకూర్తి వద్ద కుశస్థలి నదిపై రూ.27 కోట్లతో ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు శరవేగంగా జరుగుతున్నట్టు పేర్కొన్నారు. ఇవేకాక నియోకవర్గం వ్యాప్తంగా 46 వైఎస్సార్ మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. సుమారు 10 వేల మందికి పైగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇంచి సొంత ఇంటి కళను నేరవేర్చినట్టు చెప్పారు. పెనుమూరు, వెదురుకుప్పంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌తో పాటు వెదురుకుప్పంలో 20 ఎకారాలలో వైఎస్సార్ డిగ్రీ కళాశాల, అగ్నిమాపక కేంద్రం మంజూరుచేసినట్టు తెలిపారు. ఈ అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరికీ వివరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించేలా చూడాలని కోరారు.

జగన్ పాలన సంక్షేమానికి చిరునామా... :

చంద్రబాబు పాలన అవినీతి మయమని, జగనన్న పాలన సంక్షేమానికి చిరునామా అని ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి తెలిపారు. సీఎం జగనన్న పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వివరించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి, ఓట్లను అడిగేందుకు ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నామన్నారు. జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని వివరించి ఓట్లు అడగాలని సూచించారు. కార్యక్రమానికి మండల కన్వీనర్ మణి, నియోజకవర బూత్ కన్వీనర్ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గురవారెడ్డి, స్థానిక సర్పంచ్ గిరిబాబు, ఎంపీటీసీ సిద్దయ్య, నాయకులు శీనయ్య, కుప్పయ్య, జనార్దన్, హరిప్రసాద్‌రెడ్డి, మణి, కాలప్ప, రజిని తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి

పాలసముద్రం : పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్లు సమష్టిగా పనిచేసి వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందామని డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి కోరారు. వారు ఆదివారం వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, మండల కన్వీనర్ తులసి యాదవ్, జెడ్పీటీసీ అన్బలగన్ ఆధ్వర్యంలో మండలంలోని బలిజకండ్రిగలో బూత్ కమిటీ కన్వీనర్లకు శిక్షణ ఇచ్చారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు కూటమిగా వస్తున్న చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్, బీజేపీ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. గతంలో 600 హామీలు ఇచ్చి మోసం చేశారని గుర్తు చేశారు. సీఎం జగనన్న ఇచ్చిన హామీలను 99.5 శాతం నెరవేర్చారని వివరించారు.



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి



మాట్లాడుతున్న జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

పాలసముద్రం : మండలంలోని క్రైస్తవులు ఆదివారం ఈస్టర్‌ను ఘనంగా జరుపుకున్నారు. పాస్టర్లు, పాల్‌రాజ్, జాన్‌ప్రభాకర్ వెంగళరాజు కుప్పం, శ్రీకావేరిరాజుపురం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్ పాల్‌రాజ్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు తిరిగి ఈలోకానికి వస్తాడని, ఆయన రాకకోసం క్రైస్తవులు ఎదురు చూస్తున్నారని చెప్పారు. అనంతరం వితంతువులు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు.

సర్పంచ్ బుజ్జిబాబు కన్నుమూత



బుజ్జిబాబు (ఫైల్)

పుత్తూరు: రూరల్ మండలం ఉత్తరపుకండ్రిగ గ్రామ సర్పంచ్ కె.బుజ్జిబాబు ఆదివారం కన్ను మూశారు. వైఎస్సార్‌సీపీ సర్పంచ్‌గా తనదైన శైలిలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బుజ్జిబాబు అకాల మరణంపై గ్రామ ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

మనింటి ఆడపడుచును గెలిపించుకుందాం



ఓట్లు అభ్యర్థిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పుత్తూరు: నగరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మనింటి ఆడపడుచు ఆర్కే రోజాను గెలిపించుకొందామని వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. పుత్తూరు మున్సిపాలిటీ 14వ వార్డులో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ సీఎం జగనన్న నేతృత్వంలో మంత్రి ఆర్కే రోజా అందించిన సంక్షేమ ఫలాలు పుత్తూరులో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ మీ ఇంట్లో మంచి జరిగి ఉంటేనే వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. జగనన్న సీఎం అయిన తర్వాత మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబాలను సంక్షేమ పథకాలతో ఆదుకున్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి పనులు కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గతంలో మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు స్కాముల పేరిట ప్రజాధనాన్ని దోచేసి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన జగనన్న రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఏనాడు కుంటిసాకులు చెప్పకుండా ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చారని తెలిపారు. ఇదే చంద్రబాబుకు, జగనన్నకు ఉన్న తేడా అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి స్కాముల బాబును రాష్ట్రం నుంచి తరిమికొట్టి, సంక్షేమం, అభివృద్ధి అంటూ పరితపిస్తున్న జగనన్నను నిండు మనసుతో ఆదరించాలని కోరారు. మీ ఆడపడచు అయిన మంత్రి రోజమ్మను నగరి ఎమ్మెల్యేగా మూడవసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి.జయప్రకాష్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఏ.ఎస్.వెంకటేశన్‌రెడ్డి, లారీమోహన్, మనోహర్ రెడ్డి, కడియాలనాయుడు, గోపి, చిన్నా, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ నాయకులు



వైఎస్సార్‌సీపీలో చేరిన జంబాడ పంచాయతీ టీడీపీ కార్యకర్తలు

విజయపురం : రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా సమక్షంలో ఆదివారం రాత్రి మండలంలోని మహారాజపురం దళితవాడ నుంచి సర్పంచ్ సురేష్, మండల నాయకులు కార్తీక్, దిలీప్, హరికృష్ణ, సుబ్రమణ్యం, పరంధామన్ ఆధ్వర్యంలో 30 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎల్లయ్య, గోపి, పాపయ్య, సుబ్రమణి, మనీ, దేవయ్య, శివయ్య, మునుస్వామి, గంగోత్రి, పాపమ్మ, సర్వనా, హంస, మేఘన, మురుగమ్మ, లక్ష్మి, ఎఫ్‌సీ, అమరావతి తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి మంత్రి రోజా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జంబాడ పంచాయతీలో...

మండలంలోని జంబాడ పంచాయతీ సర్పంచ్ భాస్కర్ రాజు, శ్రీరాములు, గోవిందయ్య, శంకరయ్య ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన వెంకటమ్మ, సుబ్బమ్మ, అమ్ములు, నాగరత్నం, రవి, రామచంద్రయ్య, దేవరాజులు, బి.పరశురాం, పెంచలయ్య, గోమతి, సురేష్, లత తదితరులు 27 మంది పార్టీలో చేరారు. మంత్రి ఆర్కే రోజా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన మహారాజపురం టీడీపీ నాయకులు, కార్యకర్తలు

రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం



చవరంబాకం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

నిండ్ర: రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లాల్ అన్నారు. మండలంలోని చవరంబాకం పంచాయతీలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని టీడీపీ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ఇంటింటి ప్రచారంలో నాయకులతో కలిసి ప్రచారం చేశారు.

గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదని అలాంటి వారికి ఓట్లు వేయవద్దని అన్నారు. నగరి నియోజకవర్గంలో రోజమ్మ ప్రతి గ్రామాన అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపించారని గుర్తుచేశారు. రోజమ్మను ఎమ్మెల్యే తిరిగి గెలిపించుకోవాలని ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శుభా, మండల కన్వీనర్ వేణురాజు, సింగిల్ విండో అధ్యక్షులు మునిక్రిష్టారెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ వీరయ్య, కో–ఆప్షన్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ



నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

శ్రీరంగరాజపురం : మండలంలోని పాపిరెడ్డిపల్లి దళితవాడకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త సుబ్రమణ్యం (96) శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. సమాచారం అందుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి గ్రామానికి చేరుకున్నారు. సుబ్రమణ్యం మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ తరపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మండల కన్వీనర్ మణి, స్థానిక సర్పంచ్ మల్లికమ్మ, వైస్ ఎంపీపీ లక్ష్మి, నాయకులు జనార్దన్, లోకనాథరాజు, అమృతరాజు, జయపాల్, రామకృష్ణయ్య, ఏసు, కలప్పా, మునివేలు తదితరులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరులో..

గంగాధరనెల్లూరు : మండలంలోని కోండేపల్లి దళితవాడకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త సింగారమ్మ (78) శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి గ్రామానికి చేరుకుని ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్థానిక సర్పంచ్ గోవిందస్వామి, ఎంపీటీసీ ఇందిరమ్మ, నాయకులు కోందడయ్య, రమేష్, లోకేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యకు పరిష్కారం: మంత్రికి ధన్యవాదాలు



గ్రామానికి చేరుకున్న వీధిలైట్లను చూపుతున్న గ్రామస్తులు

నగరి : విద్యుత్ ఓల్టేజీ సమస్య పరిష్కరించారు ధాంక్యూ మేడమ్ అంటూ పట్టణ పరిధి గోల్డెన్ సిటీ నివాసస్తులు మంత్రి ఆర్కేరోజాను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం మంత్రి నివాసం వద్దకు వెళ్లిన వారు దుస్సాలువలతోను, పుష్పగుచ్ఛాలతోను మంత్రిని సత్కరించారు. వారు మాట్లాడుతూ తమ నివాస ప్రాంతంలో నివాసాలకు సరిపడా ట్రాన్స్‌ఫార్మర్ లేకపోవడంతో లోవోల్టేజీ సమస్య ఎక్కువగా ఉండేదన్నారు. పలు ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా కాలిపోయాయని చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించాలంటూ నెల రోజుల క్రితం తాము మంత్రిని కలిసి విన్నవించుకున్నామన్నారు. వెంటనే స్పందించిన మంత్రి ట్రాన్స్‌ఫార్మర్ మార్పుకు జిల్లా స్థాయి అధికారులకు సూచించారన్నారు. రెండు రోజుల్లోనే రూ.15 లక్షల మతింపు గల ట్రాన్స్‌ఫార్మర్ లేఅవుట్‌కు వచ్చేసిందని నెలరోజుల పాటు కష్టపడ్డ విద్యుత్ సిబ్బంది కొత్త స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెలు ఏర్పాటు చేసి రెండు ట్రాన్స్ ఫార్మర్లనుంచి విద్యుత్ సరఫరా అందించే ఏర్పాటుచేశారన్నారు. అన్ని పనులు శనివారం పూర్తయి లోవోల్టేజీ సమస్య తీరిందన్నారు. సమస్య అని చెప్పిందే తడవుగా స్పందించి పరిష్కరించిన మంత్రికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ సిటీ హౌస్ హోల్డర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించారు..

ఎంతో కాలంగా ఉన్న వీధి దీపాల సమస్య నేటికి పరిష్కారమైందని దీనిపై చొరవ చూపిన మంత్రి ఆర్కేరోజాకు ధన్యవాదాలు తెలుపుతున్నామని గుండ్రాజుకుప్పం దళితులు తెలిపారు. కొన్ని నెలల క్రితం గుండ్రాజుకుప్పం దళితవాడలో మంత్రి రాత్రి పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారని ఆ సమయంలో స్థానికంగా ఉన్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లామన్నారు. వీటిపై స్పందించిన మంత్రి అధికారులకు ఆదేశాలు అందించారన్నారు. ఆ ఆదేశాల మేరకు వీధి దీపాలు పంపించినట్లు వివరించారు. పల్లెనిద్రచేసి మా కష్టాలు తెలుసుకొని పరిష్కరించిన మంత్రికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, గుణ, జ్ఞానం, కుప్పయ్య, దేవన్, ఆనంద్, దేవరాజులు రెడ్డి, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గోల్డెన్ సిటీలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్



మంత్రి ఆర్కేరోజాకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్న గోల్డెన్ సిటీ వాసులు

సంక్షేమమే జగనన్నను గెలిపిస్తుంది



పన్నూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మధుసూదన్‌రెడ్డి

విజయపురం : జగనన్న అందించిన సంక్షేమ పథకాలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని నియోజకవర్గ పరిశీలకులు సిందిపల్లి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం వైఎస్సార్ సీపీ నాయకులు పన్నూరు పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ గడప వద్దకే సంక్షేమం, గ్రామానికి అభివృద్ధి, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి జగనన్నకు ఓటు వేయాలని కోరారు. 2019కి ముందు, ఆ తరువాత రాష్ట్రం ఎలా ఉందో ఒక్క సారి ఆలోచన చేసుకోవాలన్నారు. అంతే కాకుండా ఓటు కోసం మాయమాటలు చెప్పే చంద్రబాబును నమ్మవద్దు అంటూ సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గోపిరాజు, ఆర్‌బీకే చైర్మన్ గుణశేఖర్‌రెడ్డి, సర్పంచ్ సునందన, మనోహర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజ్‌గోపాల్, వెంకటేశ్, చంగల్‌రాయల్, కిషోర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీరాములురెడ్డి, పాండియన్, సర్పంచ్ బాబు, రమేష్, అంగముత్తు, గోవిందస్వామి, విష్ణు, వెంకటేశ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.